మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట





పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



పార్టీలో చేరిన వారితో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**దేశాన్ని అగ్రస్థానానికి తీసుకుపోవడమే కెసిఆర్ లక్ష్యం**
**బిఆర్ఎస్ ఏర్పాటుతో తెలంగాణ మాదిరిగానే అన్ని రాష్ట్రాలు బాగుపడతాయి**
**అమర రాజాతో మహబూబ్‌నగర్ పారిశ్రామికంగా మరింత ముందుకు**
**బిఆర్ఎస్ పార్టీలో చేరికల సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

## దేశవ్యాప్తంగా.. అన్నదాతకు

# మంచి రోజులు..!

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 10 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా చేసిన సీఎం కెసిఆర్ ప్రపంచంలో మన దేశాన్ని అగ్రస్థానానికి తీసుకుపోవడమే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్‌లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సిరిగిరి శ్రీను, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎండి ఖాజా పాషా ఆధ్వర్యంలో సుమారు 300ల మంది నాయకులు, కార్యకర్తలు వివిధ పార్టీల నుంచి మంత్రి సమక్షంలో అధికార పార్టీలో చేరారు. ఈ సందర్భంగా భారీగా హాజరైన పార్టీ నాయకులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. బిఆర్ఎస్ ఏర్పాటుతో తెలంగాణ మాదిరిగానే అన్ని రాష్ట్రాలు బాగుపడతాయన్నారు. దేశంలో ఎక్కడ లేనట్లుగా తెలంగాణలో రైతుబంధు, రైతుభీమా, వ్యవసాయానికి 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన తాగునీరు, రూ. 2016,3016 ఆసరా పింఛన్‌లు సహా అనేక పథకాలను మిగతా రాష్ట్రాల్లోనూ అమలు చేయడమే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీని ముందుకు నడిపించనున్నట్లు తెలిపారు. తెలంగాణ



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మాదిరిగానే దేశాన్ని బాగు చేస్తామన్నారు.

**సంచార జాతులకు అండగా తెలంగాణ ప్రభుత్వం....**

తోడు,నీడ కరువైన సంచార జాతులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే ఓ ఆసరా లభించిందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. గతంలో ఒక్క పథకం కూడా అమలు కాని వీరికి దళిత బంధు ద్వారా అండగా ఉంటున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు తర్వాత జిల్లాలో మొట్టమొదటి పార్టీ చేరికల కార్యక్రమంలో మొత్తం బేడబుడగ జంగాల నాయకులంతా కదిలిరావడం సంతోషంగా ఉందన్నారు. బుడగ జంగాలకు హైదరాబాద్ నగరంలో ఆత్మగౌరవ భవనానికి ఖరీదైన స్థలం నిధులు కూడా అందించినట్లు గుర్తు చేశారు. బుడగ జంగాలు వివిధ రాష్ట్రాల్లో సంచార జీవితం గడుపుతూ వివిధ వ్యాపారాలు చేస్తుంటారని ఆ క్రమంలో తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను అక్కడి ప్రజలకు తెలియజేయాలన్నారు.

**అమర రాజాతో మహబూబ్‌నగర్ పారిశ్రామికంగా మరింత ముందుకు...**

దివిటిపల్లి వద్ద సుమారు పదివేల కోట్లతో ఏర్పాటు అవుతున్న అమరరాజా బ్యాటరీ ఫ్యాక్టరీ వల్ల పారిశ్రామికంగా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందనున్నట్లు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు.ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఈ పరిశ్రమ ద్వారా ఉపాధి కలుగుతుందని, అనుబంధ పరిశ్రమలు కూడా రావడంతో ఈ ప్రాంతం ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. విస్తారంగా జాతీయ రహదారులు, నెట్‌వర్క్, అందుబాటులో అంతర్జాతీయ విమానాశ్రయం ఉండడం వల్ల భవిష్యత్తులో ఈ ప్రాంతానికి మరిన్ని భారీ పరిశ్రమలు రానున్నాయని ఆయన తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న ముదిరాజ్, మార్కెట్ కమిటి ఛైర్మన్ రహమాన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, బేడ బుడగజంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోడిగంటి నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు సిరివాటి రమేష్, మాజీ జడ్పీటిసి చంద్రమౌళి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఉన్నారు.

### మంత్రి కెటిఆర్‌ను కలిసిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా



**ఇటిక్యాల,డిసెంబరు 10 ప్రభాతవార్త :** అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాంరెడ్డి శనివారం ప్రగతి భవన్‌లో మంత్రి కెటిఆర్‌ను మంత్రి నిరంజన్‌రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. టిఆర్ఎస్ పార్టీ భారత్ రాష్ట్ర సమితిగా ఏర్పాటు కావడంతో శుక్రవారం ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో ప్రగతి భవన్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే శనివారం ప్రగతి భవన్‌లో మంత్రి కెటిఆర్‌ను అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అలంపూర్ నియోజకవర్గంలో మీకు బాగా పట్టు ఉందని అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు మీ వెంటే ఉన్నారని వచ్చే ఎన్నికల్లో అందరి సమన్వయంతో అలంపూర్ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగురవేయాలని మంత్రి కెటిఆర్ చల్లాకు సూచించారు.

## పల్లెల్లో...

# గంజాయి మత్తు..!

- **యువతలో డ్రగ్స్ కల్చర్..**
- **బాధితుల్లో కళాశాల విద్యార్థులే అధికం..**
- **గుట్టుచప్పుడు కాకుండా విక్రయాలు..**
- **అడ్డుకట్టవేయకుంటే అనర్థమే..**
- **విద్యాసంస్థల్లో సెమినార్ నిర్వహించాలి..**
- **మత్తు పదార్థాల అనార్థలపై అవగాహన కల్పించాలి..**

**తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి...**



తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతరం పర్యవేక్షన కలిగి ఉండాలి, స్కూల్, కళాశాలలకు వెళ్తున్నారె లేదో నిఘా ఉంచాలని వనపర్తి జిల్లా ఎస్పీ అపూర్వరావు అన్నారు. సెల్ ఫోన్లు, ఇంటర్నెట్ అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించేలా చూడాలి. సందర్భం వచ్చినప్పుడల్లా మత్తు పదార్థాల మీద కలిగే నష్టాల గురించి పిల్లలకు వివరించాలి.

**ఎస్పీ కె. అపూర్వరావు**

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 10 ప్రభాతవార్త:** నిన్న మొన్నటి వరకు పట్టణాలకు మాత్రమే పరిమితమైన డ్రగ్స్ కల్చర్ మెల్లగా పల్లెలకు విస్తరించింది. సెలబ్రేటీల నుంచి సాధారణ జనాల వరకు మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారు. గంజాయి సాగుచేసి లేదా విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని, పీడీ యాక్ట్ పెడతామని అధికారులు హెచ్చరించిన కూడా గుట్టుచప్పుడు కాకుండా గంజాయి విక్రయాలు సాగిస్తున్నారు. గంజాయికి బానిసలుగా మారుతున్న వారిలో ఎక్కువగా విద్యార్థులే ఉండడం ఆందోళన కలిగించే విషయం. సరదా కోసం అలవాటు చేసుకుంటున్న మత్తు క్రమంగా జీవితాన్నే హరించే విధంగా మారుతుంది. వనపర్తి జిల్లాలోని పలు గ్రామాల్లో యువత గంజాయి మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారు. అధికారుల కళ్లుగప్పి మరీ గంజాయి మత్తులో ఊగుతున్నారు. గంజాయి కోసం దొంగతనాలకు పాల్పడుతున్నారు. గంజాయి సేవించే యువకులు వాట్సప్‌లో ఒక గ్రూప్‌గా ఏర్పడుతున్నారు. ఎక్కడ ఎవరి దగ్గర గంజాయి లభిస్తుందో సమాచారాన్ని చేరవేసుకుంటున్నారు. తాత్కాలిక ఆనందం కోసం నూరేళ్ల జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. గంజాయి విక్రయదారులు సైతం అధికారుల కంటపడకుండా అమ్మకాలు సాగిస్తున్నారు. కొత్త వారికి కాకుండా రెగ్యులర్ కస్టమర్లకే విక్రయిస్తున్నట్లు సమాచారం. సరదాగా అలవాటైన గంజాయి, గుట్కా మత్తు పదార్థాలు జీవితాలను మాత్రమే కాదు కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి. అప్పుల ఊబిలోకి లాగుతున్నాయి. విద్యార్థులు బంగారు భవిష్యత్తు ను అంధకారంలోకి నెడుతున్నాయి. మత్తులో గొడవలు పడడం, ద్విచక్ర వాహనాలను వేగంగా నడిపి ప్రమాదాలకు కారణం అవుతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల నిర్మూలించడానికి సెమినార్లు నిర్వహించి విద్యార్థులను చైతన్య పరచాలని, మత్తు పదార్థాల నిర్మూలన కేవలం పోలీసుల బాద్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి బాద్యతగా గుర్తించాల్సిన అవసరం ఉంది..

## కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎర్రశేఖర్...



ఎర్ర శేఖర్

**ఊర్కొండ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించి శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎర్ర శేఖర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గల్లీ నుంచి ఢిల్లీ వరకు కృషి చేయడంతో పాటు కార్యకర్తలు, నాయకులతో సమన్వయం ఏర్పరుచుకొని వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అందుబాటులో ఉండి నేనున్నానని ధైర్యం కల్పించిన ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎర్ర శేఖర్‌ను నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పర్చడంతో నాయకులు, కార్యకర్తలకు ఏమైన సమస్యలు తలెత్తితే ఆ సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కరించి వారికి మనోధైర్యం కల్పించడంలో ఎర్ర శేఖర్ దిట్ట అని వారు కొనియాడారు. ఇక ముందు కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, కార్యకర్తలు, నాయకులకు అండగా ఉండి సమస్యల పరిష్కారంలో తోడుండాలని పలువురు కోరుతున్నారు.

ఈ సందర్భంగా ఉత్తర్వులు అందుకున్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసేందుకు నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర, దేశ కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేసి కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపేందుకు కృషి చేస్తానన్నారు.

## ప్రతి ఒక్కరూ ఎలాంటి వివక్ష లేకుండా

# సమాన హక్కులతో జీవించాలి..



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మొహ్మద్ ఉమర్

**నారాయణపేట,డిసెంబరు 10 ప్రభాతవార్త :** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసి డిపోలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మొమ్మద్ ఉమర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎలాంటి వివక్ష లేకుండా సమాన హక్కులతో జీవించాలని అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం డిసెంబర్ 10న ప్రపంచ వ్యాప్తంగా ప్రతిఏటా నిర్వహిస్తారని పుట్టినప్పటి నుండి మరణించే వరకు ప్రతి వ్యక్తికి ఉండే ప్రాథమిక హక్కులను మానవ హక్కులు ఉంటారని పేర్కొన్నారు. ప్రతి మానవుడు వారి కులం, మతం, జాతీయ, రంగు, లింగం, మత విశ్వాసాలు లేదా సామాజిక హోదాతో సంబంధం లేకుండా ఈ హక్కులకు అర్హులు అన్నారు. ప్రతిదేశానికి ఈ విలువలను రక్షించే, గౌరవించే చట్టాలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరు ఎలాంటి వివక్ష లేకుండా సమాన హక్కులతో జీవించాలని ఐక్యరాజ్య సమితి లక్ష్యంగా పెట్టుకుంది. ఆర్టీసి కార్మికులు, డ్రైవర్,కండక్టర్లు చాలా కష్టజీవులని వారికి ఉన్న అనుభవం ఇంకెవరికి ఉండదని ఎందుకంటే వారి వృత్తిలో చాలామంది వివిధ రకాల వ్యక్తులను కలుస్తారన్నారు. డ్రైవర్‌లు బస్సును ఆపేటప్పుడు వెనక ఉన్న వాహనాలకు ఇబ్బంది కలగకుండా ఆపాలన్నారు. తన అనుభవాలను వారితో పంచుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రఘువీర్, వైస్ ప్రెసిడెంట్ నందు నామాజీ, జాయింట్ సెక్రెటరీ భీంరెడ్డి, కల్చరల్ సెక్రెటరీ వినోద్, ఆర్టీసి డిఎం ఆంజనేయులు, సీఐ శ్రీకాంత్‌రెడ్డి, సీఐ రాంలాల్, ఎస్సై సురేష్‌గౌడ్, ఇతర పోలీస్ స్టేషన్ పరిధి సీఐ, ఎస్సై తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న న్యాయవాదులు, అధికారులు

## నేడే జయశ్రీ ట్రస్టు మెమోరియల్

# ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ఏర్పాట్లపై నిర్వాహకులను అడిగి తెలుసుకుంటున్న ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం

**ఇటిక్యాల,డిసెంబరు 10 ప్రభాతవార్త :** జయశ్రీ ట్రస్టు ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. సాయిబాబాగౌడ్ సారథ్యంలో 11వ తేదీ ఆదివారం అలంపూర్ పట్టణంలో నియోజకవర్గ ప్రజలందరికి ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు అలంపూర్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంఛార్జి మంద శ్రీనాథ్ తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఢిల్లీలో అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన జ్యోతి కంటి వైద్య ఆసుపత్రి, మెడికవర్ సూపర్ స్పెషాలిటీ, నాట్కో ఫార్మాసిటికల్ ఆసుపత్రుల వైద్య బృందం అనుభవజ్ఞులైన డాక్టర్లచే ఉచితంగా అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయబడుతున్నట్లు మంద శ్రీనాథ్ తెలిపారు. గుండెకు సంబంధించిన పరీక్షలు, కంటికి సంబంధించిన నేత్ర పరీక్షలు, అద్దాల పంపిణీ, ఆర్థోపెడిక్ ఎముకులకు, గుండెకు సంబంధించిన పరీక్షలు, జనరల్ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు, దంత పరీక్షలు, రక్త పరీక్షలు, మహిళలకు, చిన్న పిల్లలకు వివిధ రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నట్లు ఈ అవకాశాన్ని అలంపూర్ నియోజకవర్గంలోని 7 మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిఆర్ఎస్ నేత మందశ్రీనాథ్ కోరారు. ఉచిత వైద్య శిబిరంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అలంపూర్ ప్రభుత్వ ఆసుపత్రి

–మిగతా2లో..

# మహబూబ్‌నగర్‌లో మరింత అభివృద్ధి..!

- **పెద్ద పెద్ద వ్యాపార సముదాయాలు తరలివస్తున్నాయి**
- **భవిష్యత్తులో పెద్ద వ్యాపార కేంద్రంగా జిల్లా కేంద్రం**
- **మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ జ్యువెలరీ షోరూం ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్**



జ్యువెలరీ షాపును ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 10 ప్రభాతవార్త :** ఒకప్పుడు మహబూబ్‌నగర్ అంటే చిన్న పట్టణమని, సరైన మౌలిక వసతులు కూడా ఉండవనే అభిప్రాయం అందరిలో ఉండేదని, ఇప్పుడు ఎవరూ ఊహించని స్థాయిలో జిల్లా కేంద్రం అభివృద్ధి చెందుతోందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ న్యూటౌన్‌లో ఏర్పాటు చేసిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ జ్యువెలరీ షోరూం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటగా కొనుగోలు చేసిన ఇద్దరు వినియోగదారులకు ఆయన చేతుల మీదుగా ఆభరణాలను అందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పన ద్వారా పట్టణాన్ని ఊహించని స్థాయిలో అభివృద్ధి చేశామని, తద్వారా అనేక పెద్దపెద్ద వ్యాపార సంస్థలు మహబూబ్‌నగర్‌కు తరలివస్తున్నాయని తెలిపారు. మలబార్ లాంటి అనేక సంస్థలు భవిష్యత్తులో ఇక్కడికి రానున్నాయన్నారు. షాపింగ్ కోసం కర్ణాటక నుంచి హైదరాబాద్ వెళ్లేవాళ్లు కూడా ఇక్కడే షాపింగ్ చేసేలా పెద్ద పెద్ద సంస్థలు వస్తాయన్నారు. కొత్త కొత్త సంస్థలు ఏర్పాటు చేసేందుకు ఇక్కడి ప్రశాంత వాతావరణమే కారణమని తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటి ఛైర్మన్ రహమాన్, అడ్వకేట్ ప్రతాప్‌కుమార్, మలబార్ ఆల్ ఇండియా రిటైల్ హెడ్ సిరాజ్, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, వినియోగదారులు పాల్గొన్నారు.



కొనుగోలు చేసిన వారికి జ్యువెలరీని అందజేస్తున్న మంత్రి

## చిన్నరాజమూర్ స్వామివారిని దర్శించుకొన్న జియంఆర్

**దేవరకద్ర, డిసెంబరు 10 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి వారిని శనివారం టీపీసీసీ కార్యదర్శి జి.మధుసూధన్‌రెడ్డి(జియంఆర్) దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా మధుసూధన్‌రెడ్డికి దేవస్థానం వద్ద గ్రామస్థులు, పురోహితులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి మదుసూధన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి శేషవస్త్రంతో ఆయనను పురోహితులు సత్కరించారు. ప్రసాదాన్ని అందజేసి పురోహితులు ఆశిర్వచనం పలికారు. అలాగే ఆయనకు స్వామి వారి కంకణధారణ చేశారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ఆయన కాసేపు కూర్చొని అన్ని విషయాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో జియంఆర్ యువసేన నాయకుడలతో పాటు కాంగ్రేస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గువ్వలదిన్నె గ్రామంలో రైతుభీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

**కెటిదొడ్డి, డిసెంబరు 10 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండల పరిధిలోని గువ్వలదిన్నె గ్రామానికి చెందిన నర్సప్ప అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులకు భార్య తిములమ్మకి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయంను గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి కృష్ణమోహన్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి రైతు బీమాద్వారా రూ.5 లక్షల చెక్కును అందజేశారు. ఆపద స్థితిలో ఉన్న మమ్మల్ని ఆదుకున్నందుకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కెటిఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు హనుమంతు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, యుగంధర్, నాసిరుద్దిన్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కులను అందజేత

**కెటిదొడ్డి, డిసెంబరు 10 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండల పరిధిలోని గువ్వలదిన్నె గ్రామాలలో లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి గురురాజ తండ్రి స్వామికి పదిహేను వేల రూపాయలు చికిత్స నిమిత్తం చెక్కును అందజేశారు. అలాగే సువర్ణ భర్త విజయ్‌కుమార్‌కు రూ. 12వేల చెక్కును చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి చేతుల మీదుగా సిఎం సహాయనిధి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కెటిఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్‌రెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, తెరాస పార్టీ నాయకులు చక్రధర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, యుగంధర్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, నాసిరుద్దిన్, మహిళా నాయకురాలు మధుమతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద భీమా చెక్కు అందజేత...

**కల్వకుర్తి, డిసెంబర్ 08, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన యాదమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందారు. మృతురాలు గతంలోనే బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోగా...శనివారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మృతురాలి పేరిట మంజూరైన రూ.2లక్షల ప్రమాద భీమా చెక్కును భర్త మైబుయాదవ్‌కు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుందని, సంక్షేమ ఫలాలు పేదలందరికి అందడమే బీఆర్ఎస్ పార్టీ ఏకైక లక్ష్యమన్నారు. సభ్యత్వం కలిగిన వారు ఎవరైన చనిపోతే వారి కుటుంబాలను పార్టీ పరంగా ఆదుకొని ప్రమాద భీమా చెక్కులను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి, వెల్దండ మండలాల ముఖ్య నాయకులు యెన్నం భూపతిరెడ్డి, జయప్రకాష్, సూర్యప్రకాష్‌రావు, కొండూర్ గోవర్ధన్, బొల్లె ఈశ్వరయ్య, భాస్కర్‌రావు, క్యాసారపు వెంకటయ్య, జక్కుల చిన్న జంగయ్యయాదవ్, అలీ, సమీర్ అహ్మెద్ బాబా, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



## కార్యకర్త కుటుంబానికి చెక్ అందజేత...

**కల్వకుర్తి, డిసెంబర్ 08, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పోతుగంటి రాజేష్ ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన డిజిటల్ సభ్యత్వ నమోదులో సభ్యత్వం ఉన్నందున రూ.2లక్షల పార్టీ ఇన్సూరెన్స్ చెక్‌ను శనివారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జవహర్ బాల్ మంచ్ స్టేట్ కోఆర్డినేటర్ చల్లా అశ్లేషా వంశీచంద్‌రెడ్డి మృతుడు రాజేష్ భార్య జ్యోతికి రూ.2లక్షల చెక్కును అందించారు. మృతుడికి ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారని, కష్టకాలంలో కుటుంబానికి పార్టీ అండగా ఉన్నందున వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అనిల్‌గౌడ్, బాలరాజు, ముత్యాల్‌రెడ్డి, జంగయ్య, ఇస్తారి, రవి, రమేష్, సంతోష్, సుదర్శన్, ఐలేన్, కిరణ్, మహమ్మద్, మాలిక్, అయ్యూబ్, అనిల్‌కుమార్, సత్యం తదితరులు ఉన్నారు.



## గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షుడికి సన్మానం..

**వెల్దండ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** ఇటీవల గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మూడావత్ పాండునాయక్‌ను వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో శనివారం జవహర్‌లాల్ బాలల వేధిక రాష్ట్ర కోఆర్డినేటర్ చల్లా అశ్లేషా వంశీచంద్‌రెడ్డి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనుల సమస్యలపై పోరాడి పరిష్కరించే విధంగా కృషి చేయాలని అశ్లేషా వంశీచంద్‌రెడ్డి పాండునాయక్‌కు సూచించారు. సన్మాన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, తాలూకా కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్, నాయకులు రమేష్‌నాయక్, రాజు, అనిల్ తదితరులు ఉన్నారు.



## అడవి జంతువు దాడిలో 14 మేకలు మృతి...

**వెల్దండ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కేస్లీతాండ గ్రామ పంచాయతీకి చెందిన మేఘావత్ గుండియాకు చెందిన తన వ్యవసాయ పొలంలో కట్టివేసిన మేకల గొంతు, పొట్టలపై అడివి జంతువు దాడి చేయడంతో 14 మేకలు మృతి చెందాయి. అదే విధంగా లక్ష్మణ్‌కు చెందిన దూడపై అడవి జంతువు దాడి చేయడంతో దూడ మృతి చెందినట్లు లక్ష్మణ్ పేర్కొన్నాడు. అడవి జంతువు దాడిలో మృతి చెందిన మేకల విలువ సుమారు రూ.1.50లక్షలు ఉంటుందని, ప్రభుత్వ పరంగా రైతును ఆదుకోవాలన్నారు. పశువైద్య సిబ్బంది సంఘటన స్థలాన్ని పరామర్శించి పంచానామా నిర్వహించారు.



## నేడే జయశ్రీ ట్రస్టు మెమోరియల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మొదటి పేజీ తరువాయి భాగం...

మానవపాడు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది కూడా ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం, టిఆర్ఎస్ పార్టీ అలంపూర్ మాజీ ఇంఛార్జి మంద శ్రీనాథ్‌లు ఏర్పాటు చేసే కేంద్రాన్ని వారు పరిశీలించారు. వీరి వెంట టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఇస్మాయిల్, ఆత్మలింగారెడ్డి, నాయకులు జయరాముడు, అంజి తదితరులు ఉన్నారు.

# చిన్నరాజమూర్‌లో ఘనంగా ఆంజనేయస్వామి పల్లకిసేవ..

**- వేలాదిగా తరలివచ్చిన భక్తులు - దాసంగాలతో స్వామివారికి నైవేధ్యాలు**

**దేవరకద్ర, డిసెంబరు 10 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్‌లో శనివారం శ్రీ ఆంజనేయస్వామి పల్లకిసేవ పూజా కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని కన్నులపండవలా నిర్వహించారు. ఉత్సవాలలోని ప్రధానఘట్టమైన స్వామి వారి రథోత్సవం జరిగిన మరుసటిరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా స్వామి వారిని పల్లకిలో దేవస్థానం చుట్టూ పురోహితులు ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, సన్నాయి వాయిద్యాలు, భక్తుల హరినామశ్చరణల మద్య ఈ ప్రదిక్షణ ముందుకు కదిలింది. ఈ సందర్భంగా అలంకరణలో స్వామి వారు దేవస్థానం ఆవరణలో పల్లకిలో ఊరేగుతూ భక్తకోటికి దర్శనమిచ్చారు. ఈ ప్రదిక్షణల అనంతరం స్వామి వారిని అదే పల్లకిలో దేవస్థానంలోకి తీసుకెళ్ళి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ పూజను పురోహితులు శాస్రోక్తంగా, సాంప్రదాయరీతిలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన కొన్ని వేల మంది భక్తులు స్వామి వారి పల్లకిసేవను కనులారా తిలకించి తన్మయం చెందారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్, ఫౌండర్ ట్రస్టీ గోపాలచారి, మేనేజర్ ప్రసాద్‌లతో పాటు పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

**అలంకరణలో స్వామి వారి మూలవిరాట్..**

ఈ సందర్భంగా స్వామి వారి మూల విరాట్‌ను వివిధ రకరకాల పూలతో పాటు వివిధ ఆభరణాలతో సార్వాంగ సుందరంగా అలంకరించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని కూడ అలంకరించారు. ఈ ఉత్సవాలకు జిల్లా ను ఒడేగాక ఇతర రాష్ట్రాలనుండి భక్తులు అధికసంఖ్యలో చిన్నరాజమూర్‌కు తరలివచ్చారు. దీంతో చిన్నరాజమూర్ జనసంద్రాన్ని తలపించింది. దేవస్థానం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా భక్తులు కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకొన్నారు. గ్రామంలో ఎక్కడ చూసిన భక్తులే కనిపించారు. స్వామి వారి ఉత్సవాల సందర్భంగా దేవస్థానం వద్ద వివిధ తినుబండారాలు, ఆటవస్తువులు, వంటసామగ్రి తదితర దుకాణాలు వెలిశాయి. వివిధ ప్రాంతాలనుండి తరలివచ్చిర భక్తులు ఉపవాసదీక్షలతో వచ్చి స్వామి వారికి దాసంగాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకొన్నారు. తీపివంటకాలతో స్వామి వారికి నైవాధ్యాలు సమర్పించారు. దీంతో దేవస్థానం పరిసరాలు భక్తులు కిటకిటలాడాయి. వివిద ప్రాంతాలనుండి భక్తులు బస్సులు, ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు, వివిద వాహనాలలో చిన్నరాజమూర్‌కు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా దేవస్థానాన్ని వివిద రంగురంగుల విధ్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు.



స్వామి వారి పల్లకిసేవ నిర్వహిస్తున్న దృశ్యం



అలంకరణలో స్వామివారు



వెలసిన తీపితినుబండారాల దుకాణం

## రహదారుల మరమ్మత్తుకు నిధులు మంజూరు: ఎంపీపీ

**ఖిల్లాఘనపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండల పరిధిలోని రహదారుల మరమ్మత్తుల నిమిత్తం రూ.8.16కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు శనివారం ఎంపీపీ కృష్ణా నాయక్ తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు మండల పరిధిలోని రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు గుంతల మయంగా మారి వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్న విశ్వసనీయ సమాచారం మేరకు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక చొరవతో మండలంలోని రోడ్లు బాగు చేయడానికి నిధులు మంజూరు చేయడం పట్ల సీఎం కేసీఆర్‌కు, మంత్రి నిరంజన్‌రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని గ్రామాల నుండి రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి మంత్రి నిరంజన్ రెడ్డి బీటీ రోడ్ల మరమ్మత్తులకు కృషి చేస్తున్నారని అన్నారు. పంచాయితీ రాజ్ రోడ్డు నుండి ఆగారం గ్రామం వరకు రూ.55లక్షలు మకలుద్దీన్‌పూర్ నుండి వెంకటంపల్లికి రూ.54లక్షలు, పీడబ్ల్యూడీ రోడ్డు నుండి తిరుమలయ్యపల్లి మీదుగా కమలుద్దీన్‌పూర్ వరకు రూ.80లక్షలు గణపురం మండల కేంద్రం నుండి వెంకటంపల్లి వరకు రూ.60లక్షలు అప్పారెడ్డిపల్లి నుండి సల్కలాపూర్ వరకు రూ.42లక్షలు, కమలుద్దీన్‌పూర్ నుండి పోల్కంపల్లి వరకు రూ.50లలు, పీఆర్‌రోడ్డు నుండి కర్ణెతాండ వరకు రూ.3కోట్ల 25లక్షలు, పీడబ్ల్యూడీ రోడ్డు నుండి అప్పారెడ్డిపల్లి వరకు రూ.20లక్షలు, కమలుద్దీన్‌పూర్ నుండి ఆగారం వరకు రూ.65లక్షలు మామిడిమాడ నుండి పక్కతాండ వరకు రూ.65లక్షలతో రోడ్ల మరమ్మత్తుల కొరకు మంజూరు చేసినట్లు ఎంపీపీ కృష్ణా నాయక్ వివరించారు.



ఎంపీపీ కృష్ణా నాయక్

## ఘనంగా అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమం..

**శబరి యాత్రకు తరలివెళ్లిన అయ్యప్ప స్వాములు..**

**వనపర్తి టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దాదాపు 80మంది అయ్యప్పలు ఇరుముడి ధరించి శబరిమల యాత్రకు తరలివెళ్లారు. ముత్తు కృష్ణ స్వామి గురుస్వామి ఆధ్వర్యంలో 42మంది అయ్యప్పలు అలాగే చీర్ల జనార్ధన్ గురుస్వామి ఆధ్వర్యంలో మరో 25మంది, రాఘవేంద్ర స్వామి గురుస్వామి ఆధ్వర్యంలో మరికొందరు స్వాములు శబరి యాత్రకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయం శరణు ఘోషతో మార్మోగింది. వందలాది భక్తులు తరలివచ్చారు. ఇరుముడి కార్యక్రమంలో నరేందర్ గురుస్వామి, చీర్ల జనార్ధన్, చీర్ల కృష్ణ సాగర్, రఘు మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ శర్మ సిద్దాంతి, ఎల్బీచారి గురుస్వాములు అలాగే అయ్యప్ప స్వామి కమిటీ ఆధ్వర్యంలో అన్ని వసతులు కల్పించి వచ్చిన భక్తులందరికి అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, గట్టు వెంకన్న, లక్ష్మీనారాయణ, నందిమల్ల అశోక్, కటకం చంద్రుడు, గట్టు శశి , వినోద్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, అయ్యప్ప స్వాములు

## బీఆర్ఎస్‌పార్టీ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ...

**కల్వకుర్తి, డిసెంబర్ 08, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఓ ఇంటి విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలుగజేసుకొని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు వావిళ్ల సంజీవ్‌కుమార్ యాదవ్‌పై దాడి చేసి గాయపర్చడంతో యెన్నమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సంజీవ్‌కుమార్‌యాదవ్‌ను శనివారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్‌లతో కలిసి పరామర్శించారు. ఎమ్మెల్సీ సంజీవ్‌తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వివాదం ఎలా చోటు చేసుకుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంజీవ్‌ను పరామర్శించిన వారిలో వెల్దండ, కల్వకుర్తి మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు షానవాజ్‌ఖాన్, ఏజాస్, రాంచంద్రారెడ్డి, అలీ, కటిక రామస్వామి, గోళి సుదర్శన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



సంజీవ్‌కుమార్‌యాదవ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

## బండారి వెంకటేష్‌కు సమాజ సేవ పురస్కార్ అవార్డు ప్రధానం

**నారాయణపేట, డిసెంబరు 10 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలో డిసెంబర్ 10న ప్రపంచ మానవ హక్కుల దినం సందర్భంగా ప్రపంచ మానవ హక్కుల సంఘం వారు బాలల హక్కులు పరిరక్షణకై కృషి చేసిన మక్తల్ పట్టణానికి చెందిన బండారి వెంకటేష్‌కు సమాజసేవ పురస్కార్ అవార్డును అందజేసింది. కోవిడ్ సమయంలో తినడానికి తిండిలేని ప్రజలకు నిత్యావసర సరుకులు అందించడం, కిరాణా షాపులలో, బైక్ మెకానిక్, ప్రతి పొలాల్లో పని చేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారిని పాఠశాలలో చదువుకునేలా చేయడం, బాలల హక్కులకై గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేయడం, బాల్య వివాహాలను నిలుపుదల చేయడం వంటి కార్యక్రమాల ద్వారా బండారి వెంకటేష్ చేసిన సేవలకు గాను ఈ అవార్డును ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రపంచ మానవ హక్కుల సంఘం జాతీయ ఛైర్మన్ సుబ్బారెడ్డి, మక్తల్ సిఐ సీతయ్య, తెలంగాణ ఛైర్మన్ సంతోష్‌రెడ్డి, చెన్నయ్య పాల్గొన్నారు.




బండారి వెంకటేష్‌కు అవార్డు ప్రధానం చేస్తున్న దృశ్యం

## బీడీ, సిగరేట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆర్.ఆన్ రమేష్ ఎన్నిక..

**అమరచింత, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన బీడీ, సిగరేట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలలో అమరచింత పట్టణానికి చెందిన ఆర్.ఎన్.రమేష్ ను బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అలాగే బీడీ, సిగరేట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా బుచ్చన్న ఎన్నికయ్యారు. వీరి ఎన్నికల పట్ల మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జీ.ఎస్ గోపి, సీపీఎం జిల్లా నాయకులు బి.వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.అజయ్, కెవిపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యామ్‌సుందర్, విజయ్ హర్షం ప్రకటించారు.



## వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎం.రాజేంద్ర ప్రసాద్ యాదవ్..

**శ్రీరంగాపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** మండల జడ్పీటీసీ సభ్యుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. పార్టీ అధిష్టానం శనివారం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ అవకాశం ఇచ్చిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, వనపర్తి మాజీ మంత్రి.డా.జి చిన్నారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ కు జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు ఇచ్చినందుకుగాను ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



## హమాలీసంఘం సభ్యులకు టీషర్ట్‌లు అందజేత

**దేవరకద్ర, డిసెంబరు 10 ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం హమాలీసంఘం సభ్యులకు టీషర్ట్‌లు అందజేశారు. స్థానిక కొత్త బస్టాండు సమీపంలోని మణికంఠ ట్రేడర్స్ అధ్వర్యంలో బల్సుపల్లి శంకర్ కుటుంబసభ్యులు వాటిని హమాలీసంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాదాపు 70 మంది హమాలీసంఘం సభ్యులకు టీషర్ట్‌లు అందజేయడం జరిగిందని మణికంఠ ట్రేడర్స్ నిర్వహకుడు బల్సుపల్లి శంకర్ తెలిపారు.




## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర, డిసెంబరు 10 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు బుధవారం 94 కింటాళ్ళ సోనాధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2354 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.2009 ధర పలికింది. అలాగే రైతులు 47 కింటాళ్ళ హంస ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా 1911 ధర పలికింది. అలాగే అతితక్కువగా రూ.1849 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## మతాలకతీతంగా స్వామివారి సేవలో ఉస్మాన్‌గని

**మల్దకల్, డిసెంబరు 10 ప్రభాతవార్త :** మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు గత 30 సంవత్సరాలుగా మతాలకతీతంగా దాసరిపల్లి గ్రామానికి చెందిన ఉస్మాన్ గని స్వామివారి బ్రహ్మోత్సవాలకు కళ్యాణానికి అవసరమయ్యే పట్టు వస్త్రాలను కుడుతూ భక్తిని చాటుకున్నారు. ఆలయచైర్మన్ ప్రహ్లాదరావు, సత్యచంద్రా రెడ్డిలు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో తాటికుంట మధుసూదన్‌రెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.



## చక్రస్నానంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

**మల్దకల్, డిసెంబరు 10 ప్రభాతవార్త :** మల్దకల్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం చక్రస్నానం నిర్వహించి బ్రహ్మోత్సవాలకు ముగింపు పలికారు. ఉదయం పంచామృతాభిషేకాలు నిర్వహించి ఉత్సవ విగ్రహాలను శేషదాసు వంశస్తులు దీరేంద్రాదాస్, రాఘవేంద్రదాస్, విష్ణుదాస్‌ల ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస ఉత్సవ విగ్రహాలకు అవబృత చక్రస్నానం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ఛైర్మన్ ప్రహ్లాద రావు, ఈఓ సత్యచంద్రారెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానిక రామతీర్థం బావిలో పవిత్ర స్నానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమసేనచారి, ఎల్కూర్ రాఘవేంద్రరావు, అరవిందరావు, రుక్మాంగదరావు, నాగరాజుశర్మ, చంద్రశేఖరరావు, బాబురావు పాల్గొన్నారు.



## హత్యయత్నం కేసు నమోదు...

**వెల్దండ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని ఓ ఇంటి నిర్మాణ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల మధ్య చోటు చేసుకున్న వాగ్విదాంలో బీఆర్ఎస్ నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్‌పై దాడి చేసిన 9మందిపై హత్యయత్నం కేసు నమోదైనట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. మట్ట వెంకటయ్యగౌడ్, బస్నమోని శ్రీను, ముదిగొండ రమేష్, మట్ట సత్యం, నిరంజన్, భరత్, కానుగుల జంగయ్య, కానుగుల ప్రకాష్, వై.చంద్రమోహన్‌రెడ్డిలు సంజీవ్‌కుమార్‌యాదవ్‌పై దాడి చేయడంతో సంజీవ్‌కుమార్‌యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీరిపై ఐపీసీ 307 సెక్షన్ హత్యయత్నం క్రింద నమోదు చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఇంటి నిర్మాణ విషయంలో చోటు చేసుకున్న వివాదంలో కాంగ్రెస్ నాయకులు వెంకటయ్యగౌడ్ ఫిర్యాదు మేరకు సంజీవ్‌కుమార్, తిరుగుడు రాజులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## కోటిలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు..

**కొత్తకోట, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కానాయపల్లి స్టేజీ సమీపంలో ఉన్న శ్రీదత్త కోటిలింగేశ్వర ఆలయంలో శనివారం శివుని జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఏకరుద్రాభిషేకం, ప్చఆమృతాభిషేకం నిర్వహించారు. మార్గశిర మాసంలో ఆరుద్ర నక్షత్రం రోజున శివుడికి రుద్రాభిషేకం చేస్తే ఎంతో పుణ్యఫలం లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి కండక్టర్ శేఖరయ్య, మహేశ్వర్, ఆలయ అర్చకులు జగదీష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.





ప్రజా సంగ్రామ యాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

## ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభను విజయవంతం చేద్దాం : బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

**హుస్నాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంగనర్ ఎంపి బండి సంజయ్ చేపట్టిన ఐదవ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభ ఈనెల 15వ తేదీన కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల లో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నేత, మాజీ హౌజ్‌ఫెడ్ చైర్మెన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తెలిపారు. శనివారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తా లో ముగింపుసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించే ముగింపు యాత్రకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా హాజరవుతు న్నారని ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ నియోజకవర్గం నుండి ప్రజలు పార్టీ కార్యకర్తలు,నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వినర్ జనగామ వేణుగోపాల్‌రావు,పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు,మండల అధ్యక్షుడు గుత్తికొండ విద్యాసాగర్‌రెడ్డి,అక్కన్నపేట మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి,లక్ష్మీనారాయణ,కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్,కోమటి స్వర్ణలత,మ్యాదరబోయిన వేణుయాదవ్,నాయకులు సమ్మయ్య,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి బద్దిపడగ జైపాల్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి బొల్లి శ్రీనివాస్,ఓబిసి సెల్ జిల్లా కార్యదర్శి కందుకూరి సతీష్,నాయకులు మల్లేశం,శ్రీను,అక్కు శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌కు సబ్‌కోర్టు అవసరం



నిరాహార దీక్షకు మద్దతు తెలుపుతున్న మంజులరెడ్డి

**హుస్నాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌కు సబ్‌కోర్టు ఎంతో అవసరం అని సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి అన్నారు. శనివారం సబ్‌కోర్టు మంజూరు కోసం న్యాయవాదులు చేస్తున్న సమ్మె 20వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా న్యాయవాదులు నిర్వహి స్తున్న దీక్షకు మంజులరెడ్డితో పాటు జన అధికార సమితి జనరల్ సెక్రటరీ కృష్ణమూర్తితో కలసి మద్దతు తెలిపారు.ఈ వారు మాట్లాడుతూ హుస్నా బాద్‌కు సబ్‌కోర్టు ఎంతగానో అవసరం ఉందని ప్రస్తుతం ఉన్న సబ్‌కోర్టు హుస్నాబాద్‌కు 40కిలోమీటర్ల దూరంలో ఉందని,ఇక్కడే ఉంటే కక్షిదారు లకు న్యాయ సేవలు సులభంగా అందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లేశం,కార్యదర్శి ఒగ్గోజు సదానందం, వైస్ ప్రెసిడెంట్ కన్నోజు రామకృష్ణ,సీనియర్ న్యాయవాదులతో పాటు మంజులక్క యువసేన సభ్యులు ఏగురి రవిందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అశోక్, శ్రవన్‌రెడ్డి,రాకేష్, శ్రీనివాస్,వంశీ, శ్రీకాంత్, అరవింద్, శేఖర్ పాల్గొన్నారు.

## కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి



నిరసన తెలుపుతున్న వైఎస్ఆర్‌టిపి నాయకులు

**హుస్నాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రజల కష్టా లను తెలుసుకునేందుకు వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రను ప్రభుత్వం ఓర్వలేక పోతుందని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లిఖార్జునరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నల్లబ్యాడ్జీలతో పాటు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు తెలుసుకునేందుకు యాత్రకు అనుమతివ్వాలని హైదరాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద షర్మిల శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే అరకమంగా పోలీసులు అరెస్టు చేశారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలు మానుకుని ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు తమ అధ్యక్షురాలు పాదయాత్రకు అనుమతివ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయి, రమేష్, భాస్కర్‌రెడ్డి, జానకిరామ్‌రెడ్డి, వీరయ్య, రాజు, లక్ష్మారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం : గుర్రాల శ్రీనివాస్



పోస్టర్ అవిష్కరిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ కోసం 28 ఏళ్లుగా పోరాటం చేస్తున్న పాలక వర్గాలలో మాత్రం చలనం రావడం లేదని టి.ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ అవేదన వ్యక్తం చేశారు. ఈనెల 19న బిజెపి మోసాన్ని ఎండగాడుతూ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద మాదిగల లొల్లి ధర్నా సందర్భంగా ముద్రించిన వాల్ పోస్టర్‌ను శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తాలో అవిష్కరించి మాట్లాడారు.బిజెపి అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి యేండ్లు గడుస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. ఎస్సీవర్గీకరణ అమలు చేస్తామని చెప్పిన బిజెపి 9 యేండ్లు గడిచిపోతున్న మాదిగలకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. మాదిగల చిరకాల అంక్షనెరవేర్చకుండా చట్టబద్ధత కల్పించడంలో మోసం చేస్తున్న చరిత్ర బిజెపికే దక్కుతుందన్నారు.ఇప్పటికైన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్ట బద్ధత కల్పించాలన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుంటే గ్రామ గ్రామన బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాదిగలు ఉద్యమాలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో శివరాజ్, రాజేందర్, భూమిగారి రాజేందర్, బొంబాయి వెంకన్న, లింగాల కృష్ణ, ఐరేని ముకుందం, బాలిగారి కృష్ణ పాల్గొన్నారు.

## ఎర్రవల్లి సర్పంచ్‌కు సన్మానం

**మర్కుక్, డిసెంబర్ 10 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామ సర్పంచ్‌ను శనివారం సుప్రీంకోర్టు జడ్జ్ ఉమాకోహ్లీ చేతులమీదుగా సన్మానించడం జరిగింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో గల నోవాటెల్ హోటల్‌లో జరిగిన జాతీయ మహిళా సాధికారత సదస్సుకు ఎర్రవల్లి సర్పంచ్ భాగ్యలక్ష్మి ఆహ్వానం రాగా ఆమె సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యలక్ష్మిని సుప్రీంకోర్టు జడ్జ్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ కమిషనర్ సూపరింటెండెంట్ హరికిషన్ పాల్గొన్నారు.



జాతీయ మహిళా సాధికారత సదస్సులో పాల్గొన్న భాగ్యలక్ష్మి తదితరులు

### రైతుల భూములు రైతులకే తిరిగివ్వాలంటూ

# తోటపల్లి ప్రాజెక్టు భూములపై బిజెపి ధర్నా

**బెజ్జంకి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** 2007లో తోటపల్లి ప్రాజెక్టు పేరునా రైతుల నుంచి సేకరించిన భూములను యాథావిధిగా రైతు లకే తిరిగివ్వాలని బిజెపి మానకొండూరు నియోజక వర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామశివారులో నిరుపయోగమైన రైతుల భూముల వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములందజేసిన రైతులతో కలిసి బిజెపి నాయకులు ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తోటపల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం సుమారు 1603 ఎకరాల వ్యవసాయ సాగు భూములను సేకరించి కేవలం 105 ఎకరాల విస్తీర్ణంలో ప్రాజెక్టు రీ డిజైన్ చేసి తోటపల్లి చెరువును అన్‌లైన్ రిజర్వాయర్‌గా తెలంగాణ ప్రభుత్వం నిర్మించిందన్నారు. ప్రభుత్వం సేకరించిన సుమారు 1500 ఎకరాల భూమి సాగు



ధర్నా చేస్తున్న బిజెపి నాయకులు

కు నోచుకోక నియోపయోగంగా మారిందన్నారు. ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులకు అనుగుణంగా ఉండే కార్పోరేట్ విత్తనాల సంస్థకు భూములంద జేసి ఇతర రైతులకందజేకపోవడంలో ప్రభుత్వ వైఖరి స్పష్టమవుతుందన్నారు. ప్రభుత్వానికి రైతుల ప్రేమ ఉంటే నిరుపయోగం ఉన్న భూములను రైతు లకు అందించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని లేని ఎడల రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అశోక్, అనిల్‌రావు, భూ బాధితులు పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న డిసిసి అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

## ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడిగా గడ్డం ప్రభాకర్

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** డీసీసీ కార్యాలయంలో శనివారం మెదక్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గడ్డం ప్రభాకర్‌ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్‌లు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పార్టీ పదవుల్లో యువతకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. పార్టీలో క్రమశిక్షణతో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు మామిళ్ల ఆంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, కౌన్సిలర్ రాజలింగం, శ్యాంసుందర్, ఇస్మాయిల్, దాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ బీమా చెక్కులు అందజేత



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

**శివ్వంపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** ప్రజల కలను సాకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రధాత అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా శివ్వంపేట మండలంలోని రెండు బాధిత కుటుంబాలకు రాజీవ్ గాంధీ ప్రమాద భీమా చెక్కులను అందజేశారు. మండల పరిధిలోని దొంతి గ్రామానికి చెందిన పరికిబండ భాస్కర్, శివ్వంపేటకు చెందిన కొడకంచి హరిబాబుగౌడ్ కుటుంబాలకు 2 లక్షల చొప్పున భీమా చెక్కులు మంజూరు అయ్యాయి. హైదరాబాద్ నగరంలోని బోయిన్‌పల్లిలో గల గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రథసారథి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా బాధిత లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, శివ్వంపేట మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్‌గౌడ్, నాయకులు సత్యం, మనుదీప్, నిరంజన్, మల్లేష్, హరీష్ తదితరులు ఉన్నారు.

## స్వాములకు అయ్యప్ప స్వామి విగ్రహం అందజేత

**శివ్వంపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సన్నిధానంలో ఉంటున్న మాలాధారణ పొందిన అయ్యప్ప స్వాములకు స్థానిక మాజీ సర్పంచి పులిమామిడి స్రవంతి నవీన్ కుమార్ గుప్త రూ.32 వేల వెలువ చేసే ముక్కంటి శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహంతో పాటు స్వామి వారికి అలంకరించే సోమసూత్రం, సింహాసనం విరాళంగా అందజేయడం జరిగింది. తన తండ్రి స్వర్గీయ పులి మామిడి మల్లేశం గుప్త జన్మదినం సందర్భంగా కానుకగా అయ్యప్ప స్వాముల సన్నిధానంకు విగ్రహాన్ని అందజేసినట్లు స్రవంతి నవీన్ గుప్త మాట్లాడుతూ తెలిపారు. హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి కరుణా కఠాక్షాలు అందిరిపై ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. అంతకుముందు అయ్యప్ప స్వామి విగ్రహానికి ప్రముఖ వేద పండితులు శ్రాస్తుల వామనశర్మ గురుస్వామి చేతుల మీదుగా మంత్రోచ్చరణల మధ్య అభిషేకాలతో పాటు ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సన్నిధానం గురుస్వాములు ఇసుగారి మల్లేష్, కె. సత్యనారాయణగౌడ్, క్యాసని వెంకటేష్, వజ్జ శ్రీనివాస్, ఇసుగారి అరుణ్, కృష్ణాగౌడ్, ఇసుగారి రాము తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీటీసీ మహేష్‌గుప్తను సన్మానిస్తున్న దృశ్యం

## సంగమేశ్వర స్వామి ఆలయంలో జెడ్పీటీసీ పూజలు

**శివ్వంపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** పెద్దగొట్టిముక్కుల గ్రామ శివారు లోనిశ్రీసంగమేశ్వర స్వామి ఆలయంలో జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త, సర్పంచి చంద్రకళ శ్రీశైలంయాదవ్, ఎంపీటీసీ సభ్యులు సులోచన ధర్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్‌లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని, దేవుళ్ల దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నట్లు మహేష్‌గుప్త మాట్లాడుతూ తెలిపారు. ఈ దేవాల యం అద్భుత పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతుందని, దేవాలయం మరింత అభి వృద్ధికి తన పూర్తి సహకారాలు అందిస్తానని ఆయన అభిప్రాయపడ్డారు. అనం తరం పెద్దగొట్టిముక్కల, చెన్నాపూర్ గ్రామాల్లోని అయ్యప్ప స్వాములు శబరి మల వెళ్తున్న క్రమంలో అక్కడే జరిగిన ఇరుముడి కార్యక్రమంలో మహేష్ గుప్తతోపాటు ప్రజాప్రతినిధులు హాజరై అయ్యప్ప స్వాముల దీవెనలు స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది గోలిపల్లి హన్మంత్‌రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు రామచంద్రంగౌడ్, ఆంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు సామల వెంకటేష్, ప్రభాకర్, చెన్నాపూర్ రామాగౌడ్ పాల్గొన్నారు.

## భగళాముఖి దేవాలయంలో హైకోర్టు న్యాయవాది పూజలు



భగళాముఖి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న శివకుమార్‌గౌడ్

**శివ్వంపేట, డిసెంబర్10 ప్రభాతవార్త:** దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధం గా శివ్వంపేటలో నిర్మిస్తున్న శ్రీభగళాముఖి దేవాలయం(శక్తిపీఠం)లో శనివారం హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్‌గౌడ్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. భగళాముఖి దేవ ాలయంలో పూజలు జరిపిస్తే కరుణా కఠాక్షాలు లభిస్తాయని, అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు శివకుమార్‌గౌడ్ మాట్లాడుతూ చెప్పారు. భగళాముఖి ట్రస్టులో తాను సభ్యునిగా ఉండటం వల్ల తన జన్మ ధన్యమైందని ఆయన అంటున్నారు. భగళాముఖి దేవాలయం అభివృద్ధి విషయంలో పూర్తి సహకారం అందించడానికి ముందుకు వచ్చినట్లు శివకుమార్‌గౌడ్ అన్నారు. అనంతరం తన కుటుంబ సభ్యులతో కలిసి చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో శివకుమార్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చాకరిమెట్ల దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ వర్మ, ప్రధాన అర్చకులు దేవదత్తు శర్మ, పురుషోత్తమ శర్మ, శ్రీవాత్సవ శర్మ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ బకాయిలు రైతులు చెల్లించాలి

### -ట్రాన్స్‌కో ఏఈ అహ్మద్ అలీ

**కొల్చారం, డిసెంబర్10 ప్రభాతవార్త:**

ఈ నెల 31వ తేదీలోగా రైతులందరూ తమ వ్యవసాయ బోర్ల విద్యుత్ బకాయిలను చెల్లించాలని ట్రాన్స్‌కో ఏఈ అహ్మద్ అలీ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. మండలంలో 5,336 వ్యవసాయ బోర్ల కనెక్షన్లు ఉన్నాయని, మొత్తం 69లక్షల 456 రూపాలయ విద్యుత్ బకాయిలు ఉన్నట్లు ఆయన తెలిపారు. రైతులందరూ తమ వ్యవసాయ బోర్ల విద్యుత్ బకాయి లను రైతులు లైన్‌మెన్‌లకు చెల్లించి రసీదులు తీసుకోవాలని, లేనియెడల వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లను బంద్ చేయడం జరుగుతుంద న్నారు. అలాగే లింక్ సర్వీస్ కింద ఇంటి కనెక్షన్ తొలగించడం జరుగుతుంద న్నారు. రైతులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ అధికారులకు బకాయిలు చెల్లించి విద్యుత్ సంస్థకు సహకరించాలని ట్రాన్స్‌కో ఏఈ అహ్మద్ అలీ కోరారు.

# పేదింటి ఆడబిడ్డకు పెద్దన్న సిఎం కేసీఆర్ : ఎమ్మెల్యే

**హుస్నాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** పేదింటి ఆడబిడ్డకు సిఎం కేసీఆర్ పెద్దన్న అని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. శనివా రం హుస్నాబాద్‌లోని మండల ప్రజాపరిషత్ కార్యా లయంలో హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మం డలాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మి,షాదీముఖారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన 196 మందికి రూ 1కోటి 96లక్షల 22వేల 736 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ రూపంలో ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోస ం సంక్షేమ పథకాలు ఏర్పాటుచేయడం గొప్ప విషయమన్నారు. 2014 సంవత్సరానికి ముందు తమ బిడ్డలకు పెళ్లిల్లు చేయాలంటే అప్పుటు చేసేవారని,తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడ బిడ్డ లకు మేనమామగా మారి ఆర్థిక భరోసా కల్పిస్తు న్నారన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసమే టిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రభు త్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమపథకాలు పేద లకు ఆసరాగా నిలుస్తున్నాయని, కరోనా విపత్కర పరిస్థితిలో సైతం ప్రజా సంక్షేమానికే సిఎం కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి లకావత్ మానససుభాష్,హుస్నాబాద్ తహశీల్దార్ గియాస్ ఉన్నిసాబేగం,హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవి రవీందర్, పెరుక భాగ్యరెడ్డి, గోవింద రవి, బొల్లి కల్పన శ్రీనివాస్, బొజ్జ హరీష్, వాల సుప్రజనవీన్‌రావు, అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మీభీలునాయక్, కోహెడ ఎంపిపి కొక్కుల కీర్తిసురేష్ తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాదులకు నిమ్మరసం తాగిస్తున్న ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

### హుస్నాబాద్‌కు సబ్‌కోర్టు కావాలన్నది న్యాయపరమైన కోరిక

హుస్నాబాద్‌కు సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని న్యాయవాదులు చేస్తున్న దీక్ష న్యాయపరమైనదని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. శనివా రం హుస్నాబాద్ కోర్టు ముందు సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని న్యాయవాదులు నిర్వహిస్తున్న దీక్ష శిబి రాన్ని సందర్శించిన ఆయన హుస్నాబాద్‌కు సబ్ కోర్టు కావాలన్నది ఈ ప్రాంత ప్రజల న్యాయపర మైన కోరిక అని,గతంలోనే ఈవిషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు తెలిపారు.

సబ్‌కోర్టు విషయంలో సిఎం కేసీఆర్ సాను కూలంగా ఉన్నారన్నారు. న్యాయవాదుల దీక్షకు సంఘీభావం తెలిపిన ఆయన అనంతరం వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

## శ్రీసంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు దంపతులకు అమ్మవారు ఎల్లవేళాల అరోగ్యమైన జీవి తాన్ని ప్రసాదించి వారు చేపట్టే ప్రతి పనికి విజయం చేకూరాలని అమ్మవా రిని వేడుకుంటూ వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ పాలక మండలి చైర్మన్ మాంకాల నవీన్‌కుమార్ తెలిపారు. శని వారం పట్టణంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో హరీష్‌రావు శ్రీనిత దంపతులకు శుభం కలగాలని మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజ నర్సు ఆదేశాలమేరకు బిఆర్ఎస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలక మండలి చైర్మన్, సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రత్యేక పూజల అనంతరం ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో అలయ పాలక మండలి సభ్యులు గాదగోని సత్యంగౌడ్, కాముని ప్రభాకర్, కొమురవెల్లి కళ్యాణి, గ్యాదరి కృష్ణ, మధుసూదన్ శర్మ, బిఆర్ఎస్ నాయకులు నరేందర్, రాజు, మార్క భార్గవ్, అలయ అర్చకులు, సిబ్బంది శంకర్, వాసు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బజ్జకుంట సర్పంచ్ సరితారెడ్డిని పదవి నుంచి తొలగించాలి

### డిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ యాదగిరి

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 10,ప్రభాతవార్త:** నల్గొండజిల్లా నార్కెట్‌పల్లి మండలం బజ్జకుంట గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త అదే గ్రామానికి చెం దిన దళిత యువకుడు వాడకాల పరశురాములకు దళిత బంధు మంజూరు కాగా నాకు కమీషన్ ఇవ్వలేదని గ్రామస్తుల ముందు పంచాయతీ పెట్టి చెప్పుతో కొట్టడం సిగ్గుచేటని డిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ బొమ్మల యాదగిరి మండిపడ్డారు. శనివారం సిద్దిపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. టిఆర్ఎస్ సర్కారు హయాంలో దళితులకు రక్షణ లేకుండా పోతుంద న్నారు.సర్పంచ్ సరితారెడ్డిని వెంటనే పదవినుంచి తొలిగించాలని డిమాండ్ చేశారు. దళిత బంధు పథకాన్ని అధికారులకు కాకుండా ప్రజాప్రతినిధులకు అప్పగించడంతో పేద దళితులను మోసం చేస్తూ కమీషన్ ఇస్తేనే దళిత బంధు మంజూరు చేస్తామని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. దళిత బ ంధు పథకంతో దళితులకు దక్కేది అవమానమే తప్ప అర్థికంగా ఒరిగేది ఏమిలేదన్నారు. దళితులను ఓటు బ్యాంకు రాజకీయాలకు వినియో గించుకోవడానికే దళితబంధు తెచ్చారని తెలిపారు. దళితులపై చిత్తశుద్ది ఉంటే కలెక్టర్లద్వారా నేరుగా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాల న్నారు. సర్పంచ్‌ని పదవి నుంచి తొలిగించడంతో పాటు సంఘటనకు బాధ్యత వహిస్తూ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి రాజీనామా చేయాలన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**చిన్నకోడూరు(నారాయణరావుపేట), డిసెంబర్ 10, ప్రభాతవార్త:**

పేద కుటుంబానికి చెందిన పెద్దదిక్కు కేశన్న కనకవ్వ మృతి చెందడంతో ఇద్దరు కుమారులు అనాథలయ్యారు.దీంతో బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు శనివారం బాధిత కుటుంబానికి బిఎస్పీ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి మంద పాండు ఆధ్వర్యంలో రూ.5 వేల నగదుతో పాటు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సంద ర్భంగా మంద పాండు మాట్లాడుతూ బిఎస్పీ బాధితులకు ఎల్లావేళలాల అండ గా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏటి అంజనే యులు,బండారి అశోక్, మాస అంజనేయులు, డాల్ఫిన్ శ్రీను, సురేష్ పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఎంఎన్ఆర్ ట్రస్ట్

**రాయపోల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** పేదలకు ఎంఎన్ఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని మాజీ వైస్ ఎంపీపీ తలారి నర్సింలు అన్నారు. రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన బ్యాగరి శివ రాజయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఎంఎన్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మద్దుల నాగేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు అంత్యక్రియలకు రూ. 5 వేలు తలారి నర్సింలు శనివారం వారికి అందజేసారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పోతరాజు రవీందర్, చంద రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైనికునికి ఇంటి స్థలాన్ని కేటాయించిన సర్పంచ్



సైనికుడు వెంకటేష్‌కు తీర్మాన పత్రం అందజేస్తున్న దృశ్యం

**ములుగు, డిసెంబర్ 10 (ప్రభాతవార్త):** దేశ రక్షణలో సైనికునిగా పనిచేస్తున్న సింగన్నగూడ గ్రామానికి చెందిన తాళ్ల వెంకటేష్‌కు గ్రామ సర్పంచ్ బాలకృష్ణ, సభ్యుల నిర్ణయం మేరకు వంద గజాల ఇంటి స్థలాన్ని కేటాయించారు. శనివారం ములుగు పోలీస్‌స్టేషన్‌లో డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎస్ఐ రంగ కృష్ణల ఆధ్వర్యంలో తీర్మాణ పత్రాన్ని సైనికుడు వెంకటేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సైనికుడు తాళ్ళ వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ సింగన్నగూడ గ్రామస్తుల ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు. సింగన్నగూడగ్రామంలో జన్మించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామిగౌడ్, నేతలు రాములు, యాదగిరిగౌడ్, కిరణ్, కనకయ్య, జైహింద్‌లు పాల్గొన్నారు.

## మానవ హక్కుల వేదిక మహాసభలను విజయవంతం చేయండి

**హుస్నాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** నిజామాబాద్ జిల్లాలో ఈనెల17,18వ తేదీలలో జరగనున్న మానవ హక్కుల వేదిక 9వ మహా సభలను మానవతావాదులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయా లని జిల్లా కమిటి సభ్యులు ముక్కెర సంపత్ పిలుపునిచ్చారు.ఈ మహాసభ లకు సంబందించిన కరపత్రాన్ని శనివారం రోజున హుస్నాబాద్ పట్టన కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో అడ్వ కేట్ సంధ్యారాణి,నాయకులు కొమురయ్య, సుధాకర్, చంద్రమౌళి, శంకర్, హస్సన్, కొత్తపల్లి అశోక్, గణేష్, రాజ్‌కుమార్, రాజు,రాజయ్య పాల్గొన్నారు.

## మురుగు కాలువుల నిర్మాణానికి భూమిపూజ

**హుస్నాబాద్, డిసెంబరు 10,ప్రభాతవార్త :** పట్టణంలోని ఆరవ వార్డులో శనివారం ఎస్సి సబ్‌ప్లాన్ నిధుల నుండి మంజూరైన రూ ఆరు లక్షల వ్యయంతో మురుగు కాలువ నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ పనులను కాంట్రాక్టర్ నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయి లేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు పున్న లావణ్యసది,పెరుక భాగ్యరెడ్డి, మాజీ ఎంపిపి ఆకుల వెంకన్న,కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేడు తొగుటలో ఎంపి పర్యటన

**తొగుట, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** మెదక్ ఎంపి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి ఈనెల 11న తొగుట మండలంలో పర్యటిస్తారని మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి శనివారం తెలిపారు. తొగులో ఫ్రీజర్లను ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్‌తో కలిసి పంపిణీ చేస్తారని తెలిపారు. అనంతరం కాన్గల్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఎంపి పర్యటనలో మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## నిబంధనలకు తూట్లు ..ప్రైవేట్ స్కూళ్ళు ....!?

### - రెండవ శనివారం సైతం కొనసాగిన పాఠశాలలు

### -విద్యార్థుల ముక్కుపిండి బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలు

**హుస్నాబాద్,డిసెంబరు10,ప్రభాతవార్త**

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలలను నడిపిస్తూ సెలవు రోజున కూడా ఇష్టారాజ్యంగా పాఠశాలలను తెరిచి నడిపించినా విద్యాధికా రులు కిమ్మనకుండా నిద్రమత్తులో జోగుతున్నారని పలువురు పాఠశాలల విద్యార్థుల పోషకులు ఆరోపిస్తున్నారు.ప్రతీ మాసంలో చిన్నారుల పాఠశాలలతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలకు సెలవు ప్రకటించి వారికి మానసికోల్లాసానికి తోడ్పడేలా చేసి మరుసటి సోమవారం నాడు రెట్టించిన ఉత్సాహంతో వారి నుండి పని తీసుకునేలా ప్రభుత్వం వీలు కల్పించింది. అయినప్పటికీ ప్రయివేట్ పాఠశాలలు మాత్రం ఈ సెకండ్‌సాటర్‌డేను పాటించకుండా యధేచ్ఛగా పాఠశాలలను నడిపించిన వైనం ఈ డిసెంబర్ 10న హుస్నాబాద్ పట్టణంలో చోటుచేసుకుంది,ఇదే కాకుండా వారి పాఠశాలల బస్‌సర్వీస్‌లను రహదారులపై ఈ రోజున బహిరంగానే నడిపించిన విషయం గమనించాల్సిన అవసరం ఉంది.ఇదే కాకుండా పాఠశాలలోని విద్యార్థుల నుండి బలవంతంగా ఫీజులు వసూలు చేస్తూ పోషకులను ఇక్కట్లకు గురి చేస్తున్నట్లు హుస్నాబాద్ పట్టణంలో పలు ఆరోపణలు విన్పిస్తున్నాయి.ఈ విషయంపై విద్యాశాఖాధికారులు విచారణ చేపట్టి కొరడా ఝుళిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

